# సింగిల్ పేజీ కథలు

## మాతృత్వం

''ఎలా వుంది వసూ నీకు?'' ఆఫీసు నుంచి రాగానే భార్యని ప్రేమగా అడిగాడు రవి.

''నీరసంగా వుందండీ. వాంతులు కూడా ఎక్కువగా వున్నాయి'' చెప్పింది వాసంతి.


''ఎవరికైనా ఇలాంటి సమయంలో సహజమేగా? కష్టపడకపోతే పిల్లలు వస్తారా?'' నవ్వుతూ అంది శాంతమ్మ.

రవికి, వాసంతికి వివాహమై సంవత్సరం అయింది. ప్రముఖ వ్యాపారవేత్త, కోటీశ్వరుడి గారాలపట్టి, ఏకైక కుమార్తె వాసంతి.

''వసూ! కొంచెం జ్యూస్ తీసుకుంటావా?''

''ఏమిటోనండీ! ఈ బాధలన్నీ పగవారికి కూడా వద్దు బాబోయ్. హాయిగా కాలేజీకి వెళ్తూ, ఫ్రెండ్స్‌తో నవ్వుతూ తిరిగే నేను ఇవన్నీ భరించాలంటే వళ్ళంతా నొప్పులు. కళ్ళు తిరుగుతున్నాయి. మధ్యమధ్యలో డాక్టర్ పరీక్షలు. నావ[ల్ల] కాదు బాబూ!''

''కొన్నాళ్ళు ఓపిక పట్టు వసూ.



మనకి బాబు కావాలికదా. బాబు కోసం'' శాంతంగా అన్నాడు రవి.

''సరే! మీ కోసం భరిస్తాను. మరి డెలివరీ అయిన వెంటనే నాకు మాట ఇచ్చినట్లు ఆపరేషన్ చేయిస్తారుగా?''

''అలాగే! మనకి ఒక్క బాబు చాలు. నీకు ఇంక పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయిస్తాను'' మాట ఇచ్చాడు రవి.

★★★

వాసంతి నెలలు నిండిన తరువాత పండంటి బాబును ప్రసవించింది.

''వాసంతీ! ఆపరేషన్ విషయం డాక్టర్‌గారితో మాట్లాడనా?'' లాలనగా అన్నాడు రవి.

''వద్దండీ!'' సిగ్గుపడుతూ అంటున్న భార్యని చూస్తూ ''ఎందుకు?'' అని అడిగాడు.

''మరీ...మరీ మనకి ఒక పాప కావద్దూ! పాప పుట్టిన తరువాత ఆపరేషన్ చేయించుకుంటాను'' మురిపెంగా బాబును చూసుకుంటూ అన్నది వాసంతి.

ఆమె ముఖంలో ప్రపంచాన్ని జయించినంత ఆనందం, సంతృప్తి. బాధ, వేదన ఎటు మాయమయ్యాయో తెలియదు. మాతృత్వంలో మధురిమ, మహత్యం అంటే ఇదే కాబోలు.

''అలాగే నీ ఇష్టం'' చిరునవ్వుతో అన్నాడు రవి.


**-పి.పద్మజ**

వైఫ్ ఆఫ్ పి.విజయకుమార్
'అయోధ్య', ఎమ్.బి.ఎస్.ఎల్
స్కూలు ఎదురుగా,
గాంధీనగర్, బళ్ళారి.


## కిరీటం

సాయంత్రం ఆరుదాటిన తరువాత ఆనందరావు చేతిలో మల్లెల ఘుమఘుమలతో ఇంట్లోకి ఆనందంగా అడుగుపెట్టాడు.

టీవీ ఎదురుగా కుర్చీలో కూర్చుని కన్నీరు కారుస్తోంది అతని భార్య సూర్యకాంతి.


''నిన్ను దిక్కుమాలిన ఆ టీవీ చూడద్దన్నానా? 'అత్తలూ-ఆరళ్ళు', 'కోడళ్ళూ-కడగండ్లు' అంటూ. ఛీ...ఛీ... పిచ్చి సీరియల్స్. ఈ ఆడవాళ్ళ కన్నీళ్ళు పట్టి ప్రిజర్వ్ చేసే సదుపాయం వుంటే దేశంలో నీటి కొరత వుండేది కాదు కదా!''

''అది కాదండీ...ఇటు చూడండి'' సూర్యకాంతి ఆ టీవీ వైపు చూపించింది.

స్క్రీన్‌మీద మొహమంతా పళ్ళతో, ఒళ్ళంతా ఊపుతూ పాట పాడుతోంది పదో నెంబర్ వీధిలో ఉండే పరిమళ.

ఆనందరావుకి విషయం అర్థమయ్యింది. పరిమళ, సూర్యకాంతి ఇద్దరూ గాంధీనగర్ లేడీస్ క్లబ్ మెంబర్స్. ఈమధ్య ఆ టీవీ వాళ్ళు జిల్లాలలో జరిగిన కొన్ని ముఖ్యఘట్టాలు, సంఘటనలూ రికార్డు చేసి వేస్తున్నారు. అందులో భాగమే ఇది.

అంతా సవ్యంగా జరిగి వుంటే పరిమళ స్థానంలో సూర్యకాంతి పాట పాడుతూ వుండేది.



''పోన్లేవోయ్! మీ ప్రెసిడెంట్ నిన్ను మునగచెట్టు ఎక్కించింది సంతోషించు'' ఆనందరావు నవ్వుతూ అన్నాడు.

సూర్యకాంతికి దాదాపు రెండునెలల క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది.

★★★

''సూర్యకాంతిగారి ఇల్లిదేనా?'' ఒకరోజు మధ్యాహ్నం రమారమి మూడుగంటల ప్రాంతంలో ఇద్దరు ఆడవాళ్లు తమ ఇంటికి వచ్చారు.

వాళ్ళని లోపలికి రమ్మనమని కూర్చోబెట్టింది. సూర్యకాంతికి వాళ్లెవరో ఎందుకొచ్చారో అర్థం కాలేదు. తెల్సినవాళ్ళు కాదు.

''మీరు...?''

''మేము జయనగర్ మహిళామండలి నుంచి వచ్చాం. రేపు మా మహిళామండలి పాటల పోటీలు జరుగుతున్నాయి. మీరు బాగా పాడతారని, సంగీత జ్ఞానం వుందని మీ ప్రెసిడెంట్‌గారు చెప్పారు. అందుకని మిమ్మల్ని జడ్జిగా పిలుద్దామని వచ్చాం'' ఒకావిడ చెప్పింది.

''గరల్స్ స్కూల్ మ్యూజిక్ టీచర్ని కూడా పిలిచాం'' ఆవిడ చెప్పుకుపోతోంది.

సూర్యకాంతి తన మొహంలో ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కన్పించనీయకుండా కాస్త తంటా పడాల్సి వచ్చింది.

తమ క్లబ్బులో చాలామంది పాడేవాళ్ళున్నా అందరి

కన్నా తనే బాగా పాడుతుంది. అందుకే సు తిగారు తన పేరు చెప్పి వుంటారు.

"మీకు తెల్సుకదా ఈ పాటల పోటీలు."

"ఉండండి. మీకు మంచినీళ్లయినా ఇ లేదు!"

సూర్యకాంతి లోపలికి వెళ్లి మంచినీళ్ళు చ్చి ఇచ్చింది. కాఫీ పెడ్తానంటే వాళ్ళు వారించా రామన గర్ వెళ్లాలంటూ.

"అయితే రేపు నాలుగుగంటలకి కారు పిస్తాం. మీరు రెడీగా ఉంటారుకదూ!"

"అలాగే!" సూర్యకాంతి తలూపింది.

ఆ రోజు ఆనందరావుకి కబురు చెప్పి త మురిసి పోయింది.

ఆ రోజు మర్నాడు కూడా సూర్యకాంతి మేఘాల్లోనే తప్ప భూమిమీద లేదు. రెండురోజుల తరువాత క్లబ్బుకి వెళ్లినప్పుడు కానీ తెలియలేదు సూర్యకాంతికి విషయమేమిటో. ఆ ఊళ్లో ఉన్న మూడు మహిళాసం ఘాలవాళ్ళు కలిపి ఓ వయోజన పాఠశాల మొదలుపె డుతున్నారు. దాని ప్రారంభోత్సవం కలెక్టర్‌గారు చేస్తారు. ఆ రోజు కార్యక్రమాల్లో భాగంగా పాటల పోటీలు పెట్టి ఒక్కొక్క మహిళామండలి నుంచి ఒక్కొక్క రిని ఎంపిక చేసి వీళ్ళల్లో ఫస్ట్ వచ్చిన వాళ్ళ చేత కలెక్టర్ గారి ముందు పాడిస్తారు. ఆరోజు ప్రోగ్రామ్ ఆ టీవీ కవర్ చేస్తుంది.

సూర్యకాంతికి అర్థమైపోయింది తను ఈ పోటీలో పాల్గొనలేదు. జయనగర్ మహిళామండలి వాళ్ళకి తన పేరు సూచించి తనని తెలివిగా పోటీ నుంచి తప్పిం చింది ప్రెసిడెంట్ సుమతి.

"అవును మరి. పరిమళ ఆవిడ కజిన్ సిస్టర్. తను పాడితే పరిమళ నెగ్గడం సాధ్యంకాదు. అందుకే తెలి విగా..."

తన భర్త అన్నది కరెక్టే. ప్రమోషన్ ఇచ్చి కింద పడే సింది. తలమీద కిరీటం పెట్టి శాపనార్థాలు పెట్టడ మంటే అదే!

**-ఎమ్.నాగలక్ష్మి**

డి-944, క్రిబ్‌కో నగర్,
సూరత్-394 515.

# బ్రేక్

సునీల్‌బాబు సినీ దర్శకుడు. నాలుగు చిత్రాలకి దర్శకత్వం వహించాడు. కానీ రావలసినంత పేరు, గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఒక సినిమా షూటింగ్ పూర్తయి విడుదలకి సిద్ధంగా వుంది. ఈ సినిమా హిట్టయితేనే పరిశ్రమలో తను నిలబడగలడు. లేకపోతే అవకాశాలు లభించడం దాదాపు అసాధ్యం.

తీవ్రంగా ఆలోచిస్తూ సునీల్‌బాబు బాధగా కణతలు రుద్దుకున్నాడు. తన కృషిలో లోపంలేదు. ఎటొచ్చి అదృష్టం కలసి రావడంలేదు. ఒక మంచి బ్రేక్ రావాలి. తన సినిమా బాక్సాఫీస్ రికార్డుల్ని బద్దలు కొట్టాలి. అప్పుడే తనో స్టార్ డైరెక్టర్ అవుతాడు.

"సార్!" అన్న అసిస్టెంట్ పిలుపుతో తలెత్తి చూసాడు.

"ప్రీమియర్ షో గెలాక్సీలో అరేంజ్ చేశాము సార్. అందరికీ ఆహ్వానాలు పంపడం, ఇతర ఏర్పాట్లు అన్నీ పూర్తయ్యాయి సార్!"

"వెరీగుడ్!" సాలోచనగా అన్నాడు.

అసిస్టెంట్ నసుగుతున్నట్లుగా మెల్లగా "సార్! మీరేమనుకోక పోతే ఒక విషయం సార్!" అన్నాడు.


చెప్పమన్నట్లు చూసాడు.

"నారాయణాచార్యులుగారని గొప్ప పండితుడు సార్. జ్యోతిష్య శాస్త్రంలోనూ, సంఖ్యా శాస్త్రంలోనూ గొప్ప పాండిత్యం ఉందని మన ఇండస్ట్రీలో చాలామంది అంటుంటారు సార్. ఒక్కసారి ఆయనగారిని ఆహ్వానించి తమరి పిక్చర్‌ని చూపించి ఆశీర్వాదం పొందుదాం సార్!"

సునీల్‌బాబు భ్రుకుటి ముడిపడింది.

"సార్! ఆయనలోవున్న మరో గొప్ప విశేషం ఏమిటంటే సినిమా చూసి అది ఎంత పెద్ద హిట్టవుతుందో కూడా బాగా చెప్పగలడు సార్!"

అసిస్టెంట్ తన గురించి పడుతున్న ఆత్రుత గమనించి సునీల్‌బాబు



మనస్సు ఆర్ద్రమైంది. వెతకబోయిన తీగ ఏదో కాలికి తగిలినట్లు అనిపించింది.

"చూడు రమణా! చార్యులగారినీ ఆహ్వానించు" ఉత్సాహంగా చెప్పాడు.

★★★

ప్రీమియర్ షోకి నారాయణాచార్యులు వచ్చారు. సినిమా పూర్తయ్యేవరకూ సునీల్‌బాబు అతని పక్కనే కూర్చుని తన శ్రమని, కృషిని వివరించి చెప్పాడు. సినిమా పూర్తిగా చూసాక అతనికి పట్టుపంచె, పళ్లెంలో తాంబూలం, డబ్బు ఇచ్చి పాదాభివందనం చేసాడు.

"చారీగారూ! ఈ సిన్మామీదే నా ఆశలన్నీ. ఇది రికార్డు బ్రేక్ చేస్తేగానీ నిలదొక్కుకోలేను" అంటూ అతని అభిప్రాయం కోసం ఎదురు చూసాడు.

వచ్చిన దగ్గర్నుంచి ఒక్క ముక్క కూడా మాట్లాడకుండా నోటిలో కారాకిళ్ళీ నములుతూ ప్రతి దానికీ నవ్వుతూ అవుననో, కాదనో తల ఊపుతున్న నారాయణాచార్యులు తన చేతి సంచిలోంచి ఒక చిన్న పళ్లెంలాంటిది తీసి దాన్లోకి కిళ్ళీని తుపుక్కుమని ఉమ్మి-

"చూడు బాబూ! నీకిక తిరుగులేదు. 'బ్రేకే గ్యారంటీ" అనేసి పళ్లెంలోని కిళ్లీని మళ్లీ నోట్లో వేసుకుని పళ్ళెన్ని సంచిలోకి తోసేసి వెళ్లిపోయాడు.

ఏడాది గడిచింది.

రవీంద్రభారతిలో ఏదో ప్రోగ్రాం నడుస్తోంది. తన మిత్రుడొకడు నాటకం వేస్తుంటే పనీపాటా లేక ఖాళీగా వున్న సునీల్‌బాబు అక్కడికెళ్లాడు. వేదికమీద సన్మాన కార్యక్రమం. ముఖ్య అతిధిగా నారాయణాచార్యులు అక్కడ ఆశీనులై వున్నారు. ఆయనకి ఘన సన్మానం చేశారు.

నాటకాల గురించి, కళల గురించి అనర్గళంగా ఆయన ప్రసంగించారు.

ప్రోగ్రాం ముగిసాక ఆయన మెట్లు దిగి తన కారులో ఎక్కబోతుండగా సునీల్‌బాబుని చూసాడు.

సునీల్‌బాబు అప్రయత్నంగా నమస్కారంచేసి దగ్గరకొచ్చి "చారిగారూ! గుర్తున్నానా?" అన్నాడు.

దానికాయన నవ్వేసి "భలేవాడివే. నువ్వెందుకు గుర్తులేవూ!" అన్నాడు.

"నా సిన్మా రిలీజయ్యాక గొప్ప విజయం సాధిస్తుందని, నాకు బ్రేక్ వస్తుందని చెప్పారు" నిష్టూరం ధ్వనిస్తున్న గొంతుతో గట్టిగా అన్నాడు.

"అవును చెప్పాను. నీకు బ్రేక్ రాలేదా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"లేదు. రాలేదు. ఆ సిన్మా ఫ్లాప్. తర్వాత మళ్లీ నాకు పిక్చర్ లేదు."

నారాయణాచార్యులు సునీల్ భుజం నొక్కుతూ నవ్వి-

"భలేవాడివే. నేనారోజు చెప్పిందదే. ఈ సిన్మా 'బ్రేకే' గ్యారంటీ అని చెప్పలేదా?... బ్రేకవడమంటే ఫ్లాపే కదా!" హుందాగా అనేసి ఆయన కారెక్కి వెళ్లిపోతుంటే హతాశుడై సునీల్‌బాబు అక్కడే నిలబడిపోయాడు.

**-వి.రామకృష్ణ**

ప్లాట్ నెం:110, నేతాజీ నగర్,
ఇసిఐఎల్ పోస్ట్
హైదరాబాద్-500 062.